శ్రీ :

# శ్రీ రామ రక్షా స్తోత్రము

వినియోగ:

**ఓం అస్య శ్రీరామ రక్షాస్తోత్రమంత్రస్య బుధ కౌశిక**
**ఋషి: శ్రీసీతారామచంద్రో దేవతా అనుష్టుప్ ఛంద :**
**సీతా శక్తి: శ్రీమాన్ హనుమాన్ కీలకం**
**శ్రీరామచంద్రప్రీత్యర్థే రామరక్షాస్తోత్రజపే వినియోగః!**

(సకల అభీష్టములను పొందచేయు)ఈ "శ్రీరామ రక్షా స్తోత్రము" మంత్ర(ద్రష్ట) బుధకౌశిక ఋషి. సీతా సమేతుడగు రాముడు దేవత. ఛందస్సు అనుష్టుప్. (మంత్ర) శక్తి సీత. కీలకము హనుమత్ స్వామి. శ్రీరామచంద్రుని ప్రీతి కొరకు వినియోగము (నిర్దేశించబడినది).

## ధ్యానమ్

**ధ్యాయేదాజానుబాహుం ధృతశరశరధనుషం బద్ధపద్మాసనస్థం**
**పీతం వాసో వసానం నవకమలదళస్పర్ధినేత్రం ప్రసన్న మ్**
**వామాఙ్కారూఢసీతాముఖకమలమిలల్లోచనం నీరదాభం**
**నానాలంకారదీప్తం దధతమురుజటామండలం రామచంద్ర మ్**

ఆజానుబాహుడు, శరచాపములు ధరించినవాడు, పద్మాసనమున కూర్చుండియున్నవాడు, పచ్చని బంగారు వస్త్రముచే అలంకరింపబడినవాడు, (సూర్యకాంతి ప్రసారము వలన అప్పుడే వికసించిన) కమలదళములపై కాలుదువ్వు అందమైన కనులు కలవాడు, ప్రసన్నుడగువాడు, ఎడమ పార్శ్వమునకూర్చునియున్న సీతాదేవి ముఖకమలమును చూచువాడు, నీలమేఘమువంటి మేని నిగనిగలవాడు, వివిధములగు అలంకారములతో ప్రకాశించెడువాడు, ఒత్తైన జటామండలము కలవాడు అయిన శ్రీ రామచంద్రుని ధ్యానింతురు గాక!

# స్తోత్రమ్

**చరితం రఘునాథస్య శతకోటి ప్రవిస్తర మ్**
**ఏకైకమక్షరం పుంసాం మహాపాతకనాశన మ్ 1**

నూరు కోట్ల శ్లోకములలో విస్తరించబడిన రఘునాథుని దివ్యలీలా చరితములోని ప్రతియొక్కొక్క అక్షరము, మానవుని మహాపాపములను సైతము నాశనము చేయుగలదు.

**ధ్యాత్వా నీలోత్పలశ్యామం రామం రాజీవలోచన మ్**
**జానకీలక్ష్మణోపేతం జటాముకుటమండితమ్ 2**

**సాసితూణ ధనుర్బాణ పాణిం నక్తంచరాంతక మ్**
**స్వలీలయా జగత్త్రాతుమావిర్భూతమజం విభుమ్ 3**

**రామరక్షాం పఠేత్ప్రాజ్ఞ : పాప ఘ్నీం సర్వకామదామ్**
**శిరో మే రాఘవ: పాతు ఫాలం దశరథాత్మజ: 4**

నీలి కలువ రేకులవంటి శ్యామలవర్ణుని, రాజీవలోచనుని, జానకీలక్ష్మణ సంయుతుని,జటాముకుట మండితుని, ఖడ్గతూణీరములు, కోదండము శరములు కరమున దాల్చిన వానిని,రాక్షసాంతకుని, అవలీలగా అవనిని రక్షింపనవతరించిన వానిని,జన్మలేలేనివానిని, (విశ్వవ్యాపిని) విభుని శ్రీరాముని మనమున ధ్యానించి, పాపముల నశింపచేసెడి,సర్వ అభీష్టములను ప్రసాదించెడి 'రామరక్షాస్తోత్రము' ను ప్రాజ్ఞుడు పఠించవలయును.(ధ్యానము తరువాత శ్రీ రామనామములను స్మరించు కవచమును ప్రారంభించవలెను.) రాఘవుడు నా శిరస్సును, దాశరధి ఫాలమును రక్షించుగాక!

**కౌసల్యే యో దృశౌ పాతు విశ్వామిత్రప్రియ: శ్రుతీ**
**ఘ్రాణం పాతు మఖ త్రాతా ముఖం సౌమిత్రివత్సల: 5**

కౌసల్యానందనుడగు రాముడు నా కన్నులను రక్షించుగాక! విశ్వామిత్రునకు అత్యంత ప్రీతిపాత్రుడు చెవులను, యాగ రక్షకుడు నాసికను, సౌమిత్రివత్సలుడు ముఖమును రక్షించుగాక!

**జిహ్వాం విద్యా నిధి: పాతు కంఠం భరతవందిత:**
**స్కంధౌ దివ్యాయుధ: పాతు భుజౌ భగ్నేశకార్ముక: 6**

నాలుకను విద్యానిధియు,కంఠమును భరతవందితుడు కాచుగాక! దివ్యాయుధ ధారి స్కంధమును, శివధనువును విరచిన స్వామి నా రెండు భుజములను కాచుగాక!

**కరౌ సీతాపతి: పాతు హృదయం జామదగ్న్య జిత్**
**మధ్యం పాతు ఖరధ్వంసీ నాభిం జాంబవదాశ్రయ: 7**

సీతాపతి నా రెండు చేతులను, పరశురామ విజేత హృదయమును కాపాడుగాక! ఖర నిరాసకుడు నడుము భాగమును, జాంబవంతునికి నెలవిచ్చిన స్వామి నాభిని రక్షించుగాక!

**సుగ్రీవేశ: కటీ పాతు సక్థినీ హనుమత్ప్రభు:**
**ఊరూ రఘూత్తమ: పాతు రక్ష : కులవినాశకృత్ 8**

కటి స్థలమును సుగ్రీవపతి, హనుమ నేలిన స్వామి తొడల పైభాగమును కాచుగాక! తొడల దిగువను రఘూత్తముడు, రక్షోవంశ వినాశకుడు (రాముడు) కాపాడుగాక!

**జానునీ సేతు కృత్పాతు జఙ్ఘే దశముఖాంతక:**
**పాదౌ విభీషణ శ్రీద: పాతు రామో ఽ ఖిలం వపు: 9**

సేతుబంధనశాలి మోకాళ్లను, దశముఖ సం హారకుడు పిక్కలను, విభీషణునికి రాజ్యలక్ష్మి నొసంగిన దేవర పాదములను, శ్రీ రాముడు సకల దేహమును కాచుగాక!

**ఏతాం రామబలోపేతాం రక్షాం య: సుకృతీ పఠే త్**
**స చిరాయు: సుఖి పుత్రీ విజయీ వినయీ భవేత్ 10**

శ్రీరాముని దివ్యబలయుతమైన ఈ(రామ) రక్షా స్తోత్రమును పఠించెడి ధన్యుడు దీర్ఘాయువును, సుఖమును, పుత్ర సంతానమును, విజయమును, వినయ సంపదను పొందగలడు.

**పాతాలభూతలవ్యోమ చారిణశ్ఛద్మచారిణ:**
**న ద్రష్టు మపిశక్తాస్తే రక్షితం రామనామభి: 11**

పాతాళ, భూతల, ఆకాశ చరములు గాని, అదృశ్యరూపమున విహరించెడి శక్తులుగాని రామనామముచే రక్షింపబడునట్టి వానిని కన్నెత్తి అయినను చూడజాలవు.

**రామేతి రామభద్రేతి రామచంద్రేతి వా స్మరన్**
**న రో న లిప్యతే పాపై ర్భుక్తిం  ముక్తిం చ విందతి   12**

'రామ' యని, 'రామభద్ర'యని, 'రామచంద్ర' యని (నిరంతరము) పలికెడి నరునికి ఎట్టి పాపమును అంటదు.(అంతయే కాక) అతడు భక్తిని ముక్తిని పొందగలడు.

**జగ జ్జె త్రైకమంత్రేణ రామనామ్నా భి రక్షితమ్**
**య: కం ఠే ధార యేత్త స్య కరస్థా: సర్వసిద్ధయ:   13**

(సకల) జగత్తును జయించగలిగిన ఏకైక మంత్రమగు రామనామముచే సురక్షితమైన ఈ (రక్షా)స్తోత్రమును కంఠస్థము చేసిన వానికి సర్వసిద్ధులు కరస్థములగును!

**వజ్రపంజరనామేదం యో రామకవచం స్మరేత్**
**అ వ్యాహతాజ్ఞ: సర్వత్ర లభతే జయమంగలమ్   14**

వజ్ర పంజరమను పేరుగల రామ కవచమును (రామరక్షాస్తోత్రమును)స్మరించెడివాని ఆజ్ఞలకు ఎక్కడను ఎదురుండబోదు. సర్వకాల సర్వావస్థలయందు ఆతనికి జయము, శుభము కలుగును.

**ఆదిష్టవా న్యథాస్వప్నే రామరక్షామిమాం హర:**
**తథా లిఖితవాన్ప్రాత: ప్రబుద్ధోబుధకౌశిక: 15**

తన స్వప్నమునందు శంకరునిచే ఉపదేశింపబడిన ఈరామ రక్షా స్తోత్రమును, యధాతథముగా, ఉదయమునే మేలుకొని (అగస్త్య శిష్యుడగు) బుధకౌశిక ఋషి లిఖించెను.

**ఆ రామ: కల్ప వృక్షాణాం, విరామ:సకలాపదా మ్**
**అభిరామ స్త్రి లోకానాం, రామ: శ్రీమా న్సన: ప్రభు: 16**

కల్పవృక్షములకు నెలవు అన్ని విధములగు పాపములను రూపుమాపెడివాడు, ముల్లోకములలోను సాటిలేని అందగాడు శ్రీరాముడే (మమ్మేలిన)దేవర!

**తరుణౌ రూపసంపన్నౌ సుకుమారౌ మహాబలౌ**
**పుండరీకవిశాలాక్షౌ చీరకృష్ణాజినాంబరౌ 17**

**ఫలమూలాశినౌ దాంతౌ తాపసౌ బ్రహ్మ చారిణౌ**
**పుత్రౌ దశరథస్యైతౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ 18**

**శరణ్యౌ సర్వ సత్త్వానాం శ్రేష్ఠౌ సర్వధనుష్మతా మ్**
**రక్షఃకులనిహంతారౌ త్రాయేతం నో రఘూత్త మౌ 19**

ఎల్లప్పుడు యవ్వనవంతులు (?)

ఎల్లప్రాయపువారు అపురూప రూపవంతులు, సుకుమారులు, మహాబలశాలురు, తెల్ల తామరరేకుల వంటి విశాలమైన కన్నులు కలవారు, వల్కల కృష్ణాజినధారుల, కందమూలములు భుజించువారు, ఇంద్రియనిగ్రహము కలవారు, తాపసవృత్తినున్నవారు, బ్రహ్మచర్యము నవలంబించినవారు సకల జీవరాశులకు శరణమైనవారు, ధనుర్ధారులలో సర్వశ్రేష్ఠులు,రాకాసిమూకల నిరాసము చేయువారు, రఘువంశ దీపకులిరువురు మనలను రక్షింతురుగాక!

**ఆత్త సజ్యధనుషా విషుస్పృశా-**
**వక్షయాశుగనిషఙ్గ సఙ్గి నౌ**
**రక్షణాయ మమ రామలక్ష్మణా-**
**వగ్రతః పతి సదైవ గచ్ఛతా మ్ 20**

నారి సంధించిన విండ్లను ధరించి ఎక్కు పెట్టిన బాణములను స్పృశించెడివారు, అక్షయ తూణీరములు కలిగినవారు నన్ను రక్షించుటకు నేను నడుచు మార్గమున,(నాకన్న)మునుముందు నడచెదరుగాక!

**సన్నద్ధః కవచీ ఖడ్గీ చాపబాణధరో యువా**
**గచ్ఛన్మనో రథాన్నశ్చ రామః పాతు సలక్ష్మ ణః 21**

కవచము తొడిగి, ఖడ్గము చేతబట్టి, శరశరాసనములు ధరించి, (సర్వదేశ సర్వకాల సర్వావస్థలయందు) సంసిద్ధులైయుండి, ముందుకుసాగెడి పరువాల దొరలగు రామలక్ష్మణులు మన మనోరథములను పాలించెదరు (తీర్చెదరు) గాక!

**రామో దాశరథిః శూరో లక్ష్మణానుచరో బలీ**
**కాకుత్స్థః పురుషః పూర్ణః కౌసల్యే యో రఘూత్త మః 22**

**వేదాంతవేద్యో యజ్ఞేశః పురాణపురుషోత్త మః**
**జానకీ వల్లభః శ్రీమాన ప్రమేయపరాక్రమః 23**

**ఇత్యేతాని జపేన్నిత్యం మద్భక్త: శ్రద్ధ యా న్విత:**
**అ శ్వమేధాధికం పుణ్యం సంప్రాప్నోతి న సంశయ: 24**

రామ, దాశరధి, శూర, లక్ష్మణానుచర, బలీ, కాకుత్స్థ, పురుష, పూర్ణ, కౌసల్యానందన, రఘూత్తమ, వేదాంతవేద్య, యజ్ఞేశ,పురాణ పురుషోత్తమ,జానకీవల్లభ, శ్రీమాన్, అప్రమేయపరాక్రమ - మొదలగు(నా) నామములను శ్రద్ధా భక్తులతో జపించెడి నా భక్తుడు నిస్సంశయముగ అశ్వమేధయాగ ఫలముకన్న మిన్నయగు పుణ్యఫలము నొందగలడు. (అని భగవంతుని వాక్యము)

**రామం దూర్వాదళశ్యామం పద్మాక్షం పీతవాసస మ్**
**స్తువంతి నామభి ర్ది వ్యైర్న తే సంసారిణో నరా: 25**

దూర్వాదళ శ్యామల వర్ణుడు, పద్మనేత్రుడు, పీతాంబరధారియగు రామచంద్రుని దివ్యనామముల స్తోత్రము చేయు నరులు సంసార (గండ) ము ను పొందనేరరు.

**రామం లక్ష్మణ పూర్వజం రఘువరం సీతాపతిం సుందరం**
**కాకుత్స్థం కరుణార్ణవం గుణనిధిం విప్రప్రియం ధార్మిక మ్**
**రాజేంద్రం సత్యసంధం దశరథతనయం శ్యామలం శాంతమూర్తి మ్**
**వందే లోకాభిరామం రఘుకులతిలకం రాఘవం రావణారిం 26**

రాముని లక్ష్మణాగ్రజుని, రఘువరుని, సీతాపతిని, సుందరరూపుని, కాకుత్స్థదీపకుని, కరుణావరుణాలయుని, గుణనిధిని విప్రవర ప్రియుని, ధర్మరూపుని, రాజలలాముని, సత్యసంధుని, దశరథనందనుని, శ్యామలగాత్రుని, శాంతస్వరూపుని,లోకాభిరాముని, రఘుకులమండనుని, రావణవిదారిని, రాఘవుని సేవించెదను!నమస్కరించెదను!

**రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే**
**రఘునాథాయ నాథాయ సీతాయా: పతయే నమ: 27**

రామునికి, రామభద్రునికి, రామచంద్రునికి, పరబ్రహ్మరూపునికి, రఘునాథునికి, సీతానాథునికి, నమస్కారము!

శ్రీ రామ రామ రఘునందన రామ రామ
శ్రీ రామ రామ భరతాగ్రజ రామ రామ
శ్రీరామ రామ రణకర్కశ రామ రామ
శ్రీ రామ రామ శరణం భవ రామ రామ 28

రామా! శ్రీ రామా! రఘునందనా! రామా! రామా! శ్రీరామా! రామా! భరతాగ్రజా! రామా! రామా! శ్రీరామా! రామా! రణశూరా! రామా! రామా! శ్రీరామా! రామా! మా శరణమై పాలింపవయ్యా రామా! రామా!

**శ్రీరామచంద్రచరణౌ మనసా స్మరామి**
**శ్రీ రామచంద్రచరణౌ వచసా ఘృణామి**
**శ్రీ రామచంద్రచరణౌ శిరసా నమామి**
**శ్రీ రామచంద్రచరణౌ శరణం ప్రపద్యే 29**

శ్రీరామచంద్రుని చరణములను మనసార స్మరించెదను. శ్రీరామచంద్రుని పాదములను వేనోళ్ల కీర్తించెదను. శ్రీరామచంద్రుని చరణములకు శిరసా నమస్కరించెదను. శ్రీ రామచంద్రుని పాదపద్మములనే శరణువేడెదను.

**మాతా రామో మత్పితా రామచంద్ర:**
**స్వామీ రామో మత్సఖా రామచంద్ర:**
**సర్వ స్వం మే రామచంద్రోదయాలు**
**ర్నా న్యం జానే నైవ జానే న జానే 30**

రాముడే నాకు తల్లి. రాముడే నాకు తండ్రి. రాముడే నా ప్రభువు. రామచంద్రుడే నా నెచ్చెలి. దయాసముద్రుడగు రాముడే నా సర్వస్వము. వేరేమి (దైవమును) నేను ఎరుగనే ఎరుగను.

**దక్షిణే లక్ష్మణో యస్య వామే చ జనకాత్మజా**
**పురతో మారుతిర్యస్య తం వందే రఘునందన మ్ 31**

కుడిప్రక్క లక్ష్మణుడు కొలువుదీర, ఎడమవంక జానకీదేవి నిలచియుండ, మునుముందు హనుమ సేవింప వెలిగెడు రఘునందనునికి నమస్కరించెదను.

**లోకాభిరామ రణరఙ్గధీరం**
**రాజీవనేత్రం రఘువంశనాథ మ్**
**కారుణ్య రూపం కరుణాకరం తం**
**శ్రీ రామచంద్రం శరణం ప్రపద్యే 32**

లోకాభిరాముని, రణరంగధీరుని, రాజీవనేత్రుని, రఘువంశనాథుని కారుణ్యరూపుని, కరుణాకరుని, శ్రీరామచంద్రుని శరణు వేడుకొందును.

**మనోజవం మారుతతుల్య వేగం**
**జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠ మ్**
**వాతాత్మజం వానరయూథ ముఖ్యం**
**శ్రీ రామదూతం శరణం ప్రపద్యే 33**

మనసు వడికి దీటుగువానిని, వాయువేగము కలవానిని, ఇంద్రియముల నిగ్రహించువానిని, బుద్ధిశాలురలో శ్రేష్ఠుడగు వానిని, మారుతిని, వానరసేనాపతి ప్రధానుని, శ్రీ రాముని బంటును శరణువేడెదను.

**కూజంతం రామరామేతి మధురం మధురాక్షర మ్**
**ఆరుహ్యా కవితా శాఖాం వందే వాల్మీకి కోకిల మ్ 34**

కవిత్వమనెడు వృక్షశాఖపై నిలచి, 'రామరామ' యను మధురాక్షరములను మధురాతి మధురముగ ఆలపించెడి వాల్మీకి యనెడు కోకిలకు నమస్కారము.

**ఆపదామపహర్తారం దాతారం సర్వ సంపదా మ్**
**లోకాభిరామం శ్రీరామం భూయో భుయో నమా మ్యహమ్ 35**

ఆపదలను తొలగించువాడు, సకల విధములగు, సంపదలు ప్రసాదించువాడు, లోకములను మోహింపచేయు అందముగల వాడగు రామునికి మరల మరల వందనము.

**భర్జనం భవబీజానామర్జనం సుఖసంపదా మ్**
**తర్జనం యమదూతానాం రామ రామేతి గర్జనం 36**

రామ రామయను నాదము (గర్జన) మానవుని జన్మలకు కారణమగు బీజములను నశింపజేయునది, సర్వవిధములగు సుఖసంపదల ప్రాప్తికి బాసట!యమదూతల బెదరగొట్టెడి హెచ్చరిక!

**రామో రాజమణి: సదా విజయతే రామం రమేశం భజే**
**రామేణాభిహతా నిశాచరచమూ: రామాయ తస్మై నమ:**
**రామాన్నా స్తి పరాయణం పరతరం రామస్య దాసో ఽ స్మ్యహం**
**రామే చిత్త లయ: సదా భవతు మే భోరామ మాముద్ధర 37**

రాజులందరిలో శ్రేష్ఠుడగు రాముడు సర్వదా జయించును! రాముని రమాపతిని భజించెదను!రాక్షస సేనానాయకులందరు రాముని చేత నిహతులైరి. రాముని కొరకే నా నమస్కారము. రాముని కన్నా వేరగు పరమోత్కృష్టమగు మార్గమేలేదు.నేను రాముని యొక్క దాసుడను. నా మనస్సు ఎల్లవేళల రామునియందే నిలచియుండు గాక! ఓ రామా! నన్ను ఉద్ధరింపుము.

**శ్రీ రామ రామ రామేతి రమే రామే మనోరమే**
**సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే 38**

(శంకరుడు పార్వతీదేవితో ఇట్లనుచున్నాడు) ఓసురుచిరముఖి! నా మనస్సు ఎల్లపుడు 'శ్రీ రామ రామ రామ' యనుచు రామునియందే లగ్నమగును (రమించును). రామనామము (విష్ణు) సహస్ర నామముల (పవిత్రత)కు సాటి.

**ఇతి బుధకౌశిక ముని విరచిత శ్రీ రామ రక్షా స్తోత్రము సంపూర్ణము.**